జన్మ లేక నామ నక్షత్రమునకు మనకు కావలసిన రోజు నక్షత్రం చూసి జన్మలేక నామ నక్షత్రము నుండి ఆనాటి నక్షత్రం వరకు లెక్కించి 9చే భాగించగా వచ్చు శేషము తారాబలము. అవి 1. జన్మతార-దేహపీడ, 2. సంపత్తార-ధనాదాయము, 3. విపత్తార-కార్యహాని, 4. క్షేమతార-క్షేమము, 5. ప్రత్యక్తార-మనస్తాపము, 6. సాధనతార-కార్యసాధన, 7. నైధనతార-మృత్యువు, 8. మిత్రతార-సుఖ సంపద, 9. పరమమైత్రతార-లాభము. వీటిలో 2,4,6,8,0 తారలు శుభము. జన్మతారకు-7 ఘడియలు విడిచి శాకదానము, విపత్తారకు3 ఘడియలు విడిచి బెల్లం దానం, ప్రత్యక్తారకు-8 ఘడియలు విడిచి ఉప్పుదానము, నైధనతారకు-8 ఘడియలు విడిచి నువ్వులు, బంగారం దానం ఇవ్వవలయును. ఈ విధంగా తారాబలము చూడవలయును. వీటిలో సరితారముల శుభము. 7వ తార దేనికి పనికిరాదు.

శ్లో॥ ప్రాయశ్చంద్రం త్యజాం త్యష్టమ రిపు తనుగం భాంశకౌ మూఢనాథౌ । క్రూరేంద్వాప్తౌ ఖలాంశం మృతిగత ఖచరం మృత్యుతత్వౌ తనుస్తౌ ॥
సౌమ్యాః కేంద్ర త్రికోణే ష్వరిభవ సహజే ష్వన్యఖేటాః ప్రశస్తాః । సర్వత్రైస్త్రప్యయోజ్యం ప్రకరణ పతితాన్ తద్విషేపా న్విదిత్వా ॥

వర్ణ కూటము జాతులు 4 2 వశ్యకూటము జీవజాతులు 5

| | బ్రహ్మణ | క్షత్రియ | వైశ్య | శూద్ర |
|---|---|---|---|---|
| బ్రహ్మణ | 1 | 0 | 0 | 0 |
| క్షత్రియ | 1 | 1 | 0 | 0 |
| వైశ్య | 1 | 1 | 1 | 0 |
| శూద్ర | 1 | 1 | 1 | 1 |

5. గ్రహ కూటము - 7 గ్రహములు
రాహు కేతువులు ఛాయా గ్రహములు

| వరవధు | రవి | చంద్ర | కుజ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| రవి | 5 | 5 | 5 | 4 | 5 | 0 | 0 |
| చంద్ర | 5 | 5 | 4 | 1 | 4 | 1/2 | 1/2 |
| కుజ | 5 | 4 | 5 | 1/2 | 5 | 3 | 1/2 |
| బుధ | 4 | 1 | 1/2 | 5 | 1/2 | 3 | 1/2 |
| గురు | 5 | 4 | 5 | 1/2 | 5 | 1/2 | 3 |
| శుక్ర | 0 | 1/2 | 3 | 5 | 1/2 | 5 | 5 |
| శని | 0 | 1/2 | 1/2 | 4 | 3 | 5 | 5 |

### ప్రతి దినము ఉదయాది పగలు-రాత్రి లగ్నాంతములు గంటలు నిమిషములు

మాఘ మాసం శుక్ల - కృష్ణ పక్షం

ఫిబ్రవరి జనవరి 2012

| తేది. | మక | కుంభ | మీన | మేష | వృష | మిధు | కర్క | సింహ | కన్య | తుల | వృశ్చి | ధను |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 24 | 8.16 | 10.4 | 11.40 | 1.16 | 3.4 | 5.8 | 7.22 | 9.34 | 11.40 | 1.46 | 3.58 | 6.12 |
| 25 | 8.11 | 9.59 | 11.35 | 1.11 | 2.59 | 5.3 | 7.17 | 9.29 | 11.35 | 1.41 | 3.53 | 6.7 |
| 26 | 8.7 | 9.55 | 11.31 | 1.7 | 2.55 | 4.59 | 7.13 | 9.25 | 11.31 | 1.37 | 3.49 | 6.3 |
| 27 | 8.3 | 9.51 | 11.27 | 1.3 | 2.51 | 4.55 | 7.9 | 9.21 | 11.27 | 1.33 | 3.45 | 5.59 |
| 28 | 7.59 | 9.47 | 11.23 | 12.59 | 2.47 | 4.51 | 7.5 | 9.17 | 11.23 | 1.29 | 3.41 | 5.55 |
| 29 | 7.54 | 9.42 | 11.18 | 12.54 | 2.42 | 4.46 | 7.0 | 9.12 | 11.18 | 1.24 | 3.36 | 5.50 |
| 30 | 7.49 | 9.37 | 11.13 | 12.49 | 2.37 | 4.41 | 6.55 | 9.7 | 11.13 | 1.19 | 3.31 | 5.45 |
| 31 | 7.45 | 9.33 | 11.9 | 12.45 | 2.33 | 4.37 | 6.51 | 9.3 | 11.9 | 1.15 | 3.27 | 5.41 |
| 1 | 7.41 | 9.29 | 11.5 | 12.41 | 2.29 | 4.33 | 6.47 | 8.59 | 11.5 | 1.11 | 3.23 | 5.37 |
| 2 | 7.37 | 9.25 | 11.1 | 12.37 | 2.25 | 4.29 | 6.43 | 8.55 | 11.1 | 1.7 | 3.19 | 5.33 |
| 3 | 7.32 | 9.20 | 10.56 | 12.32 | 2.20 | 4.24 | 6.38 | 8.50 | 10.56 | 1.2 | 3.14 | 5.28 |
| 4 | 7.27 | 9.15 | 10.51 | 12.27 | 2.15 | 4.19 | 6.33 | 8.45 | 10.51 | 12.57 | 3.9 | 5.23 |
| 5 | 7.23 | 9.11 | 10.47 | 12.23 | 2.11 | 4.15 | 6.29 | 8.41 | 10.47 | 12.53 | 3.5 | 5.19 |
| 6 | 7.18 | 9.6 | 10.42 | 12.18 | 2.6 | 4.10 | 6.24 | 8.36 | 10.42 | 12.48 | 3.0 | 5.14 |
| 7 | 7.13 | 9.1 | 10.37 | 12.13 | 2.1 | 4.5 | 6.19 | 8.31 | 10.37 | 12.43 | 2.55 | 5.9 |

ఫిబ్రవరి 2012

| తేది. | మక | కుంభ | మీన | మేష | వృష | మిధు | కర్క | సింహ | కన్య | తుల | వృశ్చి | ధను |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 8 | 7.9 | 8.57 | 10.33 | 12.9 | 1.57 | 4.1 | 6.15 | 8.27 | 10.33 | 12.39 | 2.51 | 5.5 |
| 9 | 7.5 | 8.53 | 10.29 | 12.5 | 1.53 | 3.57 | 6.11 | 8.23 | 10.29 | 12.35 | 2.47 | 5.1 |
| 10 | 7.0 | 8.48 | 10.24 | 12.0 | 1.48 | 3.52 | 6.6 | 8.18 | 10.24 | 12.30 | 2.42 | 4.56 |
| 11 | 6.56 | 8.44 | 10.20 | 11.56 | 1.44 | 3.48 | 6.2 | 8.14 | 10.20 | 12.26 | 2.38 | 4.52 |
| 12 | 6.52 | 8.40 | 10.16 | 11.52 | 1.40 | 3.44 | 5.58 | 8.10 | 10.16 | 12.22 | 2.34 | 4.48 |
| 13 | 6.47 | 8.35 | 10.11 | 11.47 | 1.35 | 3.39 | 5.53 | 8.5 | 10.11 | 12.17 | 2.29 | 4.43 |
| | కుంభ | మీన | మేష | వృష | మిధు | కర్కా | సింహ | కన్య | తుల | వృశ్చి | ధను | మక |
| 14 | 8.29 | 10.5 | 11.41 | 1.29 | 3.33 | 5.47 | 7.59 | 10.5 | 12.11 | 2.23 | 4.37 | 6.41 |
| 15 | 8.25 | 10.1 | 11.37 | 1.25 | 3.29 | 5.43 | 7.55 | 10.1 | 12.7 | 2.19 | 4.33 | 6.37 |
| 16 | 8.21 | 9.57 | 11.33 | 1.21 | 3.25 | 5.39 | 7.51 | 9.57 | 12.3 | 2.15 | 4.29 | 6.33 |
| 17 | 8.17 | 9.53 | 11.29 | 1.17 | 3.21 | 5.35 | 7.47 | 9.53 | 11.59 | 2.11 | 4.25 | 6.29 |
| 18 | 8.13 | 9.49 | 11.25 | 1.13 | 3.17 | 5.31 | 7.43 | 9.49 | 11.55 | 2.7 | 4.21 | 6.25 |
| 19 | 8.9 | 9.45 | 11.21 | 1.9 | 3.13 | 5.27 | 7.39 | 9.45 | 11.51 | 2.3 | 4.17 | 6.21 |
| 20 | 8.5 | 9.41 | 11.17 | 1.5 | 3.9 | 5.23 | 7.35 | 9.42 | 11.47 | 1.59 | 4.13 | 6.17 |
| 21 | 8.1 | 9.37 | 11.13 | 1.1 | 3.5 | 5.29 | 7.31 | 9.37 | 11.43 | 1.55 | 4.9 | 6.13 |

కుజచారః
శు॥ 2 బుధ కుజవక్రారంభః 2-15
ఉత్త 1 వక్రీః కుజః
బ॥ 5 ఆది పుబ్బ 4 వక్రీకుజః 36-50

బుధచారః
శు॥ 3 గురు ఉ.షా. 3 బుధః 1-0
శు॥ 5 శని ఉ.షా. 4 బుధః 4-0
శు॥ 7 సోమ శ్రవ 1 బుధః 5-10
శు॥ 9 బుధ శ్రవ 2 బుధః 5-2
శు॥ 11 శుక్ర శ్రవ 3 బుధః 3-10
శు॥ 12 శని శ్రవ 4 బుధః 59-38
శు॥ 14 సోమ ధని 1 బుధః 54-30
బ॥ 1 బుధ ధని 2 బుధః 49-20
బ॥ 3 శుక్ర ధని 3 కుంభేబుధః 40-2
బ॥ 7 మంగ శత 1 బుధః 20-17
బ॥ 9 గురు శత 2 బుధః 9-25
బ॥ 10 శుక్ర శత 3 బుధః 57-32
బ॥ 13 ఆది శత 4 బుధః 40-40
బ॥ 30 మంగ పూ.భా. 1 బుధః 35-17

గురుచారః
అశ్వి 3 గురుః
బ॥ 4 శని అశ్వి 4 గురుః 3-30

శుక్రచారః
శు॥ 2 బుధ పూ.భా. 1 శుక్రః 42-30
శు॥ 5 శని పూ.భా. 2 శుక్రః 29-55
శు॥ 8 మంగ పూ.భా. 3 శుక్రః 19-42
శు॥ 11 శుక్ర పూ.భా. 4 మీనేశుక్రః 4-17
శు॥ 13 ఆది ఉ.భా. 1 శుక్రః 52-58
బ॥ 1 బుధ ఉ.భా. 2 శుక్రః 42-28
బ॥ 4 శని ఉ.భా. 3 శుక్రః 32-50
బ॥ 7 మంగ ఉ.భా. 4 శుక్రః 24-20
బ॥ 10 శుక్ర రేవ 1 శుక్రః 16-2
బ॥ 14 సోమ రేవ 2 శుక్రః 9-10

శనిచారః
చిత్త 4 శనిః
బ॥ 1 బుధ శనివక్రారంభః 9-12

రాహుకేతు చారౌ
బ॥ 7 మంగ
అనూ 4 రాహుః
రోహి 2 కేతుః 36-55

| | | | |
|---|---|---|---|
| శు | గు | | కే |
| | ⚪ మాఘ శు॥పూర్ణిమా గ్రహస్థితి | | చం |
| ర బు | | | కు |
| | రా | శ | |

| | | | |
|---|---|---|---|
| శు | గు | కే | |
| ర చం బు | ⚫ మాఘ బ॥అమావాస్య గ్రహస్థితి | | |
| | | | కు |
| | రా | శ | |

## భార్య గర్భవతిగా యున్నప్పుడు చేయగూడని పనులు

భార్య గర్భవతిగా యున్నప్పుడు భర్తకుమారునకు చౌలము చేయరాదు. తాను క్షౌరము చేయించుకొనరాదు. గృహమునకు స్తంభముహూర్తముగాని గృహారంభాలు కాని చేయరాదు. సముద్రస్నానం దూరదేశయాత్ర చేయరాదు. శవముతో వెళ్ళకూడదు. నఖములను తుంచరాదు. యుద్ధము చేయగూడదు. వివాహము చేయరాదు. చేసిన యెడల ఆయువు క్షీణించును. ఐదు మాసములకు లోపల చేయవచ్చును. కుమారునకు ఉపనయనమును, ఆధానమును గయా శ్రాద్ధమును 4మాసములు దాటిన తరువాత చేయకూడదు. ఒక భార్య గర్భిణిగానుండగా మరియొక భార్య కుమారునకు చౌలాదికము చేయవచ్చును.

## వివాహ విషయమై జన్మనామనక్షత్ర విచారము

వధూవరులు జన్మనక్షత్రములు చూచుట శ్రేష్ఠము. వధువు జన్మనక్షత్రము లేని యెడల వరుని జన్మనక్షత్రము వధువు నామ నక్షత్రము చూడవలయును. ఇద్దరికి జన్మనక్షత్రములులేనిచో నామనక్షత్రములు చూడవలయును. అలా కానిచో వధువుపేరు మార్చవలయును. వరుని పేరు మాత్రం మార్చకూడదు. వరునికి జన్మనక్షత్రము లేక వధువుకు జన్మనక్షత్రమున్నను చూడకూడదు నామనక్షత్రములే చూడవలయును.

## ఏకనాడీ దోష పరిహారము

శ్లో॥ ఉత్తరా శతతారాచ పూర్వాభాద్ర పునర్వసూ ।
రౌద్ర మూలాశ్వినీ సప్త ఏకనాడీ న దోషభాక్ ॥

తా॥ ఉత్తర, శతభిషం, పూర్వాభాద్ర, పునర్వసు, ఆర్ద్ర, మూలా, అశ్విని నక్షత్రములలో దంపతుల నక్షత్రములుండినను ఏకనాడీ దోషంలేదు.

మధ్యైక నాడీ దోష పరిహారము

శ్లో॥ తోయానురాధా వసుపుష్య చిత్తాః భగేందుభే దస్ర నరస్యసప్త ।
మధ్యైకనాడీ వహ్నినాడి దోషా అరుంధతీ మేవ యధా వశిష్ఠః ॥

తా॥ పూ.షా., అనూరాధ, ధనిష్ట, పుష్యమి, చిత్త, పూ.ఫ., మృగశిర, నక్షత్రములలో మధ్యైకనాడీ దోషము లేదు.

## పార్శ్వనాడీ దోష పరిహారము

శ్లో॥ వహ్నిర్విశాఖ సర్పాచ శ్రవణే చ మఘా తథా ।
ఉత్తరాషాఢ రోహిణ్యాం పార్శ్వనాడీ న దోషభాక్॥

తా॥ కృత్తిక, విశాఖ, ఆశ్రేష, శ్రవణం, మఖ, ఉత్తరాషాఢ, రోహిణీ నక్షత్రములలో పార్శ్వనాడీ దోషములేదు.

## పనికివచ్చు రాక్షస గణ నక్షత్రములు

ఆశ్లేష, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, శతభిషం ఈ నక్షత్రములలో స్త్రీ రాక్షసమైనను దోషంలేదు. ఏకాధిపత్యమైనను రాశినాడి యోని గ్రహమైత్రి ఇవి సహజముగా శుభప్రదములైనను స్త్రీలకు రాక్షసగణ దోషములేదు.

## ఘాతవారమున చేయదగిన కార్యములు

శ్లో॥ వివాహకాలే వ్రతబంధయజ్ఞే పట్టాభిషేకోఽపి నిషేక కారే ।
సీమంత పుంసో వన జాతకర్మే నో చింతనీయా ఖలు ఘాతవారః ॥

తా॥ వివాహము, ఉపనయనము, పట్టాభిషేకము, సీమంతము, జాతకర్మ, పుంసవనము చేయుటకు దోషములేదు.

## ఘాతవారమున చేయదగని కార్యములు

శ్లో॥ వాణిజ్య యాత్రాచ తటాక కూప వాస్తు ప్రవేశ కృషిఘాతవర్జ్యం॥

తా॥ గృహప్రవేశము, వ్యాపారారంభము, యాత్రలు, బావి త్రవ్వట, ప్రయాణం చేయకూడదు.

## తుమ్ములకు శకునములు

కం॥ రెండును తుమ్మిన సఫలము। ఖండితముగ తుమ్మి చీద కడ మరణమగున్ ।
మెండుగ తుమ్ముచు నడిచిన జెందును దోషమ్ము వాని శిఖినరసింహా॥
కం॥ పసిబాల శిశువువేశ్యయు।పసగల బాలెంత తుమ్ము బంగారు సుమీ ।
వెసమాల కుంటి క్షుతమే సిసలగు బహుకార్యసిద్ధి శిఖినరసింహా ॥
కం ॥ నాలుగు పదముల జీవము । లాలోచనలపుడు పయనమౌనిన్ తుమ్మన్ । వాలాయము మరణాంతము। శ్రీలోలా తప్పదంద్ర శిఖినర్సింహా॥

## బాలారిష్ట దోషములు

జననకాల లగ్నమునకు చంద్రుడు 8లోను, కుజుడు 7లోను, రాహువు 9లోను, శని 1లోను, గురుడు 3లోను, సూర్యుడు 5లోను, శుక్రుడు 6లోను, బుధుడు 4లోను, కేతువు11లోను, ఉన్న పక్షమున బాలారిష్ట దోషములు సంభవించును.

శిశువు జన్మించిన లగ్నమునకు 1,5,6,7,8,12 రాశులయందు పాపగ్రహములు కూడియుండినను లేక పాపగ్రహములచే చూడబడినను, మరియు క్షీణచంద్రుడు 12వ రాశియందుండగా, 1,8వ రాసులయందు పాపగ్రహము లుండినను బాలారిష్ట దోషములు సంభవించును.

## బాలారిష్ట దోషభంగము

శిశువు జన్మించిన లగ్నమునకు పైజెప్పిన స్థానములయందు ఆయా గ్రహములుండినను, ఆయా రాశులను బలవంతులగు శుభగ్రహములు చూచినను, కేంద్రస్థానములయందు అనగా 1,4,7,10 రాశులందు కనీసం ఒక శుభగ్రహముండినను బాలారిష్ట దోషము తొలగి దీర్ఘాయుష్యము కలుగును.

ఏడేళ్ళనర్థం శనివలన కలుగు దోషపరిహారము శనిప్రతిమను ఇనుముతో చేయించి అట్టి ప్రతిమను మట్టితో చేయబడిన కుండయందుగాని లేక ఇనుముతో చేయబడిన పాత్రయందుగాని ఉంచి, నల్లని వస్త్రముగాని నల్లని గొంగళినిగాని ఆ పాత్రపై వేసి నల్లని నువ్వులు, నల్లని పుష్పములు, నల్లని గంధము మొదలగు నల్లరంగు గలవానితో పూజించి సువర్ణముతో సహా దానమీయవలయును. ఈ విధముగా చేసినచో ఏడేళ్ళనర్థం శనివలన కలుగు దోషములు పరిహారమగును.

## జన్మరాశి, నామరాశి వల్ల చేయుకార్యములు

వివాహము, గర్భాధానము, వాస్తుకర్మ, వ్యవహారము, మంత్రము, యంత్రము, దానము, చుట్టరికము, రాజసేవయు, భూబలము, వర్గశుద్ధియు యుద్ధము యాత్రాదులకు నామనక్షత్రమును చూడవలయును. తక్కిన వ్యవహారాది కార్మలకు వివాహాది శుభకార్యములకును, శరీరమును గురించిన శుభాశుభములకు జన్మనక్షత్రమును చూడవలయును. కొందరి అభిప్రాయము ప్రకారము నలుబది సంవత్సరములపైన జన్మనక్షత్రమును చూడకూడదను వాడుకయున్నది. ఇది శాస్త్రమునకు విరుద్ధము. జన్మముందువరకు జన్మ నక్షత్రము చూడవలయును.

## గుడి దగ్గర ఇండ్లు కట్టినట్టి దోషము

శివుని గుడికి ముందు నూరు బారల దూరముగాను, విష్ణుగుడికి వెనుక ఇరువది బారల దూరముగాను, శక్తి గుడికి ఎడమదిక్కునందు మిక్కిలి దూరముగాను గృహములు కట్టుకొనవలెను. అంతకు తక్కువగా కట్టినయెడల క్షీణించును. సిరులు పోవును. ఇదియేగాక గుడి దగ్గర ఉన్న ఇండ్లకు యే వైపునైనను, ఏ మాత్రమైనను గుడి నీడ పారిన యెడల చెడుపును, నష్టమును సంభవించును.

## గృహమునందలి దీప విధి దిశలు

సూర్యాస్తమయము మొదలుకొని, సూర్యోదయము వరకును, దీపముగల గృహమునందు దారిద్ర్యముండనేరదు. తూర్పు ముఖముగా బెట్టిన దీపం ఆయుర్వృద్ధిని కలుగజేయును. ఉత్తరముఖముగా పెట్టిన దీపం ధాన్యాభివృద్ధిని కలుగజేయును. పశ్చిమాభిముఖముగా పెట్టిన దీపము దుఃఖమును కలుగజేయును. దక్షిణాభిముఖముగా పెట్టిన దీపము హానిని కలుగజేయును. నాలుగు దిక్కులయందు ఒకేసారి దీపము పెట్టిరేని యే దోషము లేదని ధర్మప్రవృత్తియందు చెప్పబడియున్నది. మరియు దీపములేక యే దంపతులు సంభోగము చేయుదురో వారి సంతానము బ్రతికియున్నంతవరకు దారిద్ర్యము అనుభవించుచునేయుందురు.

## గృహమునందలి శయన విధి దిశలు

శిరస్సును తూర్పు ముఖముగానుంచి పరుండిన ఐశ్వర్యమును, దక్షిణమున ఆయుష్షు, ధనాభివద్ధి, పడమరయందు ప్రబలవృద్ధి, ఉత్తరమున వ్యాధి, మృత్యుభయము కలుగును. తానుండు గృహమున దక్షిణమందును శిరస్సునుంచి పరుండిన శుభములు కలుగును. ఉత్తరమున శిరస్సునుంచి యెచ్చటనైన పరుండరాదు.

తృణమునందును, దేవాలయమునందును, పాషాణమందును, అంగారమందును, నాలుగు త్రోవలు గల స్థలమునందును, తల్లి, అక్క, వదిన మొదలగు స్త్రీలయొక్క సన్నిధియందును శయనింపగూడదని ధర్మప్రవృత్తియందు చెప్పబడినది.

## ఆశౌచ ప్రకరణము

స్త్రీలకు రజోదర్శనము మొదలగు నాలుగు వర్ణములవారికి 5 దినములు ఆశౌచము, 4వ దినమునందు స్నానము చేసి 5వ దినమునుండి గృహకృత్యములు చేసుకొనుటకు ఉపయోగపడును.

రజోదర్శనమైన దినము మొదలు 17 రోజులలోగా తిరిగి రజోదర్శనమయ్యేనేని స్నానముతో శుద్ధి, 18వ దినమందైన 1రోజు, 19వ దినమందైన 2 రోజులు, ఆ పైన 3రోజులు ఆశౌచము.

**జాతాశౌచము:-** స్రావము, పాతము, ప్రసూతియని మూడు విధములు. స్రావమనగా గర్భధారణమైనది మొదలు 4 మాసములలో గర్భములోని పిండము చెడిపోవుట, 3 మాసములలోగా గర్భస్రావమైన తల్లికి 3 రోజులు, తండ్రికి స్నానము, 4వ మాసమందైన తల్లికి 4 రోజులు, తండ్రికి 3 రోజులు, సోదరులకు జ్ఞాతులకు స్నానముతో శుద్ధి, పాతమనగా 5వ నెల గర్భములోని పిండము చెడిపోవుట. 5వ మాసమున తల్లికి 5రోజులు, 6వ మాసమున 6 రోజులు, తండ్రికి జ్ఞాతులకు 3 రోజులు జాతాశౌచము. మృతాశౌచము ఉండదు. 7వ మాసమునుండి ప్రసూతి మాతామహుని ఇంటిలో పిల్లవాడు పుట్టిన మాతామహీ మాతామహులకు జాతాశౌచముండదు. శిశువు చనిపోయి పుట్టినను బొడ్డుకోసిన పిదప 10 రోజులలో చనిపోయినను, తల్లిదండ్రులకు, జ్ఞాతులకును 10 రోజులు జాతాశౌచము తప్పదు. మృతాశౌచము స్నానముతో శుద్ధి బొడ్డుకోయకమునుపు శిశువు మరణించిన తల్లికి 10రోజులు జ్ఞాతులకు 3 రోజులు జాతాశౌచము, మృతాశౌచము లేదు.

ఆంధ్రాచారము బొడ్డుకోయక మునుపు మరణించిన తల్లితోపాటు తండ్రి, జ్ఞాతులు 10 రోజులు పురుడు పట్టుదురు. సమానోదకులకు త్రిపురుషులకు 3 రోజులు జ్ఞాతులనగా కూటస్థుడు మొదలు 7 పురుషులవరకు నుండువారు.

రాత్రియందు రజోదర్శనము, జాతము, మృతము సంభవించిన ఆ రాత్రికాలము 3 భాగములు చేసి మొదటి రెండు భాగములు పూర్వదినమనియు 3వ భాగము పరదినమనియు గ్రహించవలయును.

**మృతాశౌచము :-** పుట్టిన 10 రోజులలో శిశువు మరణించిన జ్ఞాతులు, తల్లి, తండ్రి, సోదరులకు మృతాశౌచము స్నానమాత్రము, దంతజననము వరకు జ్ఞాతులకు స్నానమాత్రము, కేశఖండనవరకు 1రోజు ఉపనయన పర్యంతం 8 దినములాశౌచము. తల్లిదండ్రులకు నామకరణాది ఉపనయన పర్యంతము 3దినములు.

వివాహమైన స్త్రీ తండ్రియింట మరణించిన తల్లి తండ్రి సోదరులకు, పెండ్లికాని స్త్రీకి 3 దినములు ఆశౌచము, పెండ్లియైన స్త్రీకి తల్లిదండ్రుల మరణమునందు దశరాత్రులలోగా త్రిరాత్రా శౌచము సోదరీసోదరులకు సన్నిధాన ఆ సన్నిధానమందు త్రిరాత్రాశౌచము. మాతామహి మాతామహులకు పినతల్లి పెదతల్లి బిడ్డలకు మేనత్త మేనమామ బిడ్డలకు పురుష పర్యాయములో సన్నిధానమందు త్రిరాత్రాశౌచము. గ్రామాంతరమందు, పక్షిణి, కాలాతిక్రమణమందు గ్రామాంతరమున తెలిసిన పగలయితే ఆ పగలు, రాత్రయితే ఆ రాత్రి మాత్రమే ఆశౌచము పట్టి స్నానము చేయవలయును. మేనమామ భార్యకు సన్నిధానములో స్నానము.

భార్య ఉండగా అత్తమామలు మరణించిన సన్నిధానమందు 3 దినములు. ఆ సన్నిధానమందు పక్షిణి, భార్యకు స్వంత సోదరీసోదరులకు మరణించినపుడు సమీపమున ఒక దినము సవతి తల్లి మరణించిన సవతికొకదినం ఆశౌచము. దూరమందైనచో స్నానముతో శుద్ధి. అల్లుని మరణము సమీపమునందు కలిగిన అత్తమామలకు 3దినములు. గ్రామాంతరమందు పక్షిణి, జ్ఞాతులక దశాహానంతరం మూడు మాసముల వరకు మూడు దినములు, ఆరు మాసముల వరకు పక్షిణి, సంవత్సరం పర్యంతం ఒక రాత్రి ఆశౌచము, మహానది అడ్డమున్న అతిక్రాంతా శౌచము లేదు. త్రిరాత్ర జ్ఞాతులకు త్రిరాత్రాతిక్రమణమందు స్నానమాత్రము.

ఒక మృతాశౌచములో వేరొక మృతశౌచమేగాని, జాతాశౌచమేగాని దశరాత్రులలో వచ్చిన ఎడల మొదటి మృతశౌచముతోనే శుద్ధియగును. జాతాశౌచముతో మృతాశౌచము శుద్ధికాదు. ఒక జాతాశౌచములోనేగాని మృతాశౌచములోగాని తన స్వంత మాతా, పితరుల జాతమృతా శౌచములు వచ్చిన మొదటి ఆశౌచముతో శుద్ధికాదు. దశరాత్రులు ఆశౌచముండును. పదవరోజు రాత్రి రెండు ఝాములలోపు తెలిసినచో మొదటి ఆశౌచముతోనే రెండవ ఆశౌచము శుద్ధియగును.

## క్షేత్రార్వణ చక్రము

| అక్షర సంజ్ఞ | దిశలు | అధిపతులు |
|---|---|---|
| అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ | | |
| ౡ ఏ ఐ ఓ ఔ అం అః | తూర్పు | గరుత్మంతుడు |
| క ఖ గ ఘ ఙ | ఆగ్నేయం | పిల్లి |
| చ ఛ జ ఝ ఞ | దక్షిణం | సింహం |
| ట ఠ డ ఢ ణ | నైరుతి | కుక్క |
| త థ ద ధ న | పశ్చిమం | సర్పము |
| ప ఫ బ భ మ | వాయువ్యం | మూషికం |
| య ర ల వ | ఉత్తరం | గజము |
| శ ష స హ | ఈశాన్యం | కుందేలు |

ఈ క్షేత్రార్వణము 8 దిశలలో ప్రతిదిశకు 5వ దిశ శత్రుస్థానము కావున తన నామధేయంబునందు మొదటిది అక్షరమేదిశయందుండునో నా దిశకు శత్రుదిశయందు గృహము కట్టరాదు. అధికబలముగాగల దిశాధిపతియైన వాడు అల్పబలముగల దిశయందు ఇల్లుకట్టవచ్చును. (అనగా) గరుడ దిశాధిపతి సర్పముయొక్క దిశయందు ఇల్లుకట్టవచ్చును. కాని సర్పము యొక్క దిశాధిపతి గరుడుని దిశయందు ఇల్లుకట్టరాదు మరియు ఈ దిశలలో ప్రతిదిశవారు తన దిశమొదలు అపసవ్యముగా 2వ దిశయందు ఇల్లు కట్టినచో అరవీసము, 3వ దిశయందు వీసము, 4వ దిశయందు వీసన్నర లాభము కలుగును. 5వ దిశ శత్రుస్థానము, 6వ దిశ కలహము, 7వ దిశ సౌభాగ్యము, 8వ దిశయందు మరణము కలుగును.

## తిరునక్షత్రములు ఆచరించు కాలనిర్ణయము

శ్లో॥ యన్నక్షత్రం కలామాత్రం సంగవస్పృవేద్యది ।
వృద్ధౌషణ్ణాతికా ప్రోక్తా క్షయేత్రిస్రః సమేచతుః ॥

ఆళ్వారాచార్యుల తిరునక్షత్రములక నక్షత్రం సంగవ కాలం పొంది నక్షత్రం వృద్ధిలో ఉన్నప్పుడు 6 ఘడియలు వుండవలయును. అనగా సంగవకాలం 6 ఘడియలు వృద్ధిఘడియలు6. అనగా 12 ఘడియలు, అలాగే 10 ఘడియలు వుండవలయును. 9 ఘడియలు, సమమందు 4 ఘడియలు అనగా 10 ఘడియలు వుండవలయును. పెరుమాళ్ళ తిరునక్షత్రములకు ముహూర్త మాత్రం చాలు ఉదయం 2ఘడియలున్న చాలు. ఒకే సంక్రమణములో మొదట, చివర అదే నక్షత్రమున్న చివర నక్షత్రానికి ఆచరించవలయును. తిరునక్షత్రములకు సంక్రమణ జుష్ట దోషంలేదు.

## బల్లిపాటు ఫలము

శిరస్సు-కలహం, ముఖం-బంధుదర్శనం, కనుబొమ్మల మధ్య-రాజానుగ్రహం, పైపెదవి-ధనవ్యయం, క్రింది పెదవి-ధనలాభం, ముక్కుచివర-రోగం, కుడిచెవి-దీర్ఘాయువు, ఎడమ చెవి-వ్యాపార లాభం, నేత్రములు-కారాగార ప్రాప్తి, చెక్కిళ్ళు-రాజదండన, నోరు-భయం, కంఠం-శత్రునాశనం, కుడిభుజం-ఆరోగ్యం, ఎడమభుజం-స్త్రీ సంగమం, కుడిముంజేయ-కీర్తి, ఎడమ ముంజేయి-రంధి, స్తనములు-దోషము, ఉదరం-ధాన్యలాభం, ప్రక్కలు-సుఖం, తొడలు-పిత్రరిష్టం, పిక్కలు-సుఖం, పాదములు-ప్రయాణం, వెన్ను-కార్యానుకూలం, గోళ్ళు-ధనవ్యయం, లింగం-దరిద్రం, వెంట్రుకల చివర-మృత్యువు, మెడ-రాజ్యలాభం కలుగును.

## బల్లిపలుకు

తూర్పు-భాగ్యం, ఆగ్నేయం-సంపద, దక్షిణం-జయం, నైరుతి-కలహం, పడమర-ఆదాయం, వాయువ్యం-ప్రయాణం, ఉత్తరం-క్షేమం, ఈశాన్యం-దుఃఖం, పై భాగం-పీడ, క్రింది భాగం ఆదాయం కలుగును.

సంవత్సర సూతకములో చేయకూడనివి

మాతాపిత్రాదులు స్వర్గస్తులైన ఒక సంవత్సరంలోపు తీర్థశ్రాద్ధము గయాశ్రాద్ధము యుగాది శ్రాద్ధములు, వివాహ ఉపనయనాది సమస్త శుభకార్యములు చేయకూడదు. మృతుని కుమార్తె వివాహం మాత్రం చేయవచ్చును. అపకర్షణ (యేడువుడి) చేయవలెను.

## మృత సూతకములు

తండ్రి మరణించిన ఒక సంవత్సరం, తల్లిమరణించిన ఆరు మాసములును, భార్యమరణించిన మూడు మాసములు, సోదర పుత్రులు మరణించిన మూడు పక్షములును, సపిండులకు ఒక మాసము ఆశౌచము ఉండును.

## వాస్తు వివరణ

మానవులకు ఆయురారోగ్య సుఖసౌఖ్యములిచ్చుటకై ఋష్యాదులు, తపశక్తితో మన నివాసములు వివరణ, ఆచార వ్యవహారములను నిర్దేశించినారు. ఇంటియందు పెట్టుకోబడు వస్తువుల ప్రభావం తెలుపునది వాస్తు శాస్త్రము. ఈ శాస్త్రానుసారముగా నివాసమొనర్చుకొనిన ఆయురారోగ్య సుఖశాంతులు చేకూరును. కావున ఋషిప్రోక్తమగు గ్రంథములే ప్రామాణ్యములు, విద్యావంతులు వస్తువు గృహమందు ఉంచబడుదానిని ఆధునికముగా అర్థమగునట్లు తెలిపిన విజ్ఞానము పెరుగును.

## గ్రామమునందు ఇంటి దిశలు

జన్మరాశి రీత్యాగ్రామంలో నివాస నిషద్ధములు, వృషభం-మిథునం, సింహం-మకరం ఈ రాశివారు గ్రామమద్యముందుండరాదు. వృశ్చికరాశివారు తూర్పునను, మీనరాశివారు ఆగ్నేయమును, కన్యారాశివారు దక్షిణమును, కర్కాటకరాశివారు నైఋుతియందును, ధనురాశివారు పడమర, తులారాశివారు వాయువ్యమందును, మేషరాశివారు ఉత్తరమందును, కుంభరాశివారు ఈశాన్యమున ఉండకూడదు. తూర్పు, ఉత్తరముల పెద్దవాడుండినను, దక్షిణ, పడమరలయందు చిన్నవాడు యుండిన ఐశ్వరములు తొలగును. కావున విషయాలను బాగుగా పరిశీలించి నివాసము ఏర్పరచుకొనవలయును.

రాశిని బట్టి గృహముఖద్వారము:- మీనము, కర్కాటకము, వృశ్చికములకు తూర్పుద్వారము, తుల, కుంభం, వృషభములకు పశ్చిమద్వారము, కన్యా, మిథునం, మకరములకు దక్షిణద్వారము, మేష, సింహ, ధనస్సులకు ఉత్తర ద్వారము ఉండవలెను.

## గృహ నిర్మాణమునకు వాస్తువిషయములు

గృహమునకు నాల్గు దిశల ఖాళీస్థలము, దక్షిణం కన్నా పడమర ఎక్కువ, పడమర కన్నా ఉత్తరం ఎక్కువ, ఉత్తరం కన్నా తూర్పు ఎక్కువ స్థలము విడిచి దక్షిణ పశ్చిమలు ఎత్తుగా ఉండునటుల తూర్పు స్నానగది, ఆగ్నేయము దక్షిణము, నైఋుతి వరకు వంటగది, నైఋుతి పశ్చిమ ఉత్తర దిశలయందు పడకగది, పశ్చిమమందు భోజనాలయము, తూర్పు ముఖముగా దేవుడు ఉండునట్లు ఉత్తర ఈశాన్యదిశలలో పూజామందిరము, ఉత్తరము ధనధాన్యములు, డబ్బు సంబంధము ఈశాన్యమందు ఉత్తరభాగం లేక తూర్పు భాగమందు బావి త్రవ్వుకొనవలెను. మరుగుదొడ్లు ఆగ్నేయం మొదలు వాయువ్య దిశల వరకు అనుకూలమును బట్టి నిర్మించుకొనవలెను. వాయువ్య ఉత్తరములయందు సెప్టిక్ట్యాంకును,

### ప్రతి దినము ఉదయాది పగలు-రాత్రి లగ్నాంతములు గంటలు నిమిషములు

ఫాల్గుణ మాసం  శుక్ల - కృష్ణ పక్షం

| | తేది. | కుంభ | మీన | మేష | వృష | మిధు | కర్క | సింహ | కన్య | తుల | వృశ్చి | ధను | మక |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఫిబ్రవరి 2011 | 22 | 7.56 | 9.32 | 11.8 | 12.56 | 3.0 | 5.14 | 7.26 | 9.32 | 11.38 | 1.50 | 4.4 | 6.8 |
| | 23 | 7.53 | 9.29 | 11.5 | 12.53 | 2.57 | 5.11 | 7.23 | 9.29 | 11.35 | 1.47 | 4.1 | 6.5 |
| | 24 | 7.48 | 9.24 | 11.0 | 12.48 | 2.52 | 5.6 | 7.18 | 9.24 | 11.30 | 1.42 | 3.56 | 6.0 |
| | 25 | 7.45 | 9.21 | 10.57 | 12.45 | 2.49 | 5.3 | 7.15 | 9.21 | 11.27 | 1.39 | 3.53 | 5.57 |
| | 26 | 7.40 | 9.16 | 10.52 | 12.40 | 2.44 | 4.58 | 7.10 | 9.16 | 11.22 | 1.34 | 3.48 | 5.52 |
| | 27 | 7.35 | 9.11 | 10.47 | 12.35 | 2.39 | 4.53 | 7.5 | 9.11 | 11.17 | 1.29 | 3.43 | 5.47 |
| | 28 | 7.32 | 9.8 | 10.44 | 12.32 | 2.36 | 4.50 | 7.2 | 9.8 | 11.14 | 1.26 | 3.40 | 5.44 |
| | 29 | 7.28 | 9.4 | 10.40 | 12.28 | 2.32 | 4.46 | 6.58 | 9.4 | 11.10 | 1.22 | 3.36 | 5.40 |
| మార్చి 2012 | 1 | 7.24 | 9.0 | 10.36 | 12.24 | 2.28 | 4.42 | 6.54 | 9.0 | 11.6 | 1.18 | 3.32 | 5.36 |
| | 2 | 7.20 | 8.56 | 10.32 | 12.20 | 2.24 | 4.38 | 6.50 | 8.56 | 11.2 | 1.14 | 3.28 | 5.32 |
| | 3 | 7.15 | 8.51 | 10.27 | 12.15 | 2.19 | 4.33 | 6.45 | 8.51 | 10.57 | 1.9 | 3.23 | 5.27 |
| | 4 | 7.9 | 8.46 | 10.21 | 12.9 | 2.13 | 4.27 | 6.39 | 8.46 | 10.51 | 1.3 | 3.17 | 5.21 |
| | 5 | 7.5 | 8.42 | 10.17 | 12.5 | 2.9 | 4.23 | 6.35 | 8.42 | 10.47 | 12.59 | 3.13 | 5.17 |
| | 6 | 7.1 | 8.38 | 10.13 | 12.1 | 2.5 | 4.19 | 6.31 | 8.38 | 10.43 | 12.55 | 3.9 | 5.13 |
| | 7 | 6.56 | 8.33 | 10.8 | 11.56 | 2.0 | 4.14 | 6.26 | 8.33 | 10.38 | 12.50 | 3.4 | 5.8 |
| | 8 | 6.52 | 8.29 | 10.4 | 11.52 | 1.56 | 4.10 | 6.22 | 8.29 | 10.34 | 12.46 | 3.0 | 5.4 |
| | 9 | 6.48 | 8.24 | 10.0 | 11.48 | 1.52 | 4.6 | 6.18 | 8.24 | 10.30 | 12.42 | 2.56 | 5.0 |
| | 10 | 6.44 | 8.20 | 9.56 | 11.44 | 1.48 | 4.2 | 6.14 | 8.20 | 10.26 | 12.38 | 2.52 | 4.56 |
| | 11 | 6.39 | 8.15 | 9.51 | 11.39 | 1.43 | 3.57 | 6.9 | 8.15 | 10.21 | 12.33 | 2.47 | 4.51 |
| | 12 | 6.34 | 8.10 | 9.46 | 11.34 | 1.38 | 3.52 | 6.4 | 8.10 | 10.16 | 12.28 | 2.42 | 4.46 |
| | 13 | 6.31 | 8.7 | 9.43 | 11.31 | 1.35 | 3.49 | 6.1 | 8.7 | 10.13 | 12.25 | 2.39 | 4.43 |
| | 14 | 6.26 | 8.2 | 9.38 | 11.26 | 1.30 | 3.44 | 5.56 | 8.2 | 10.8 | 12.20 | 2.34 | 4.38 |
| | | మీన | మేష | వృష | మిధు | కర్క | సింహ | కన్య | తుల | వృశ్చి | ధను | మక | కుంభ |
| | 15 | 7.58 | 9.34 | 11.22 | 1.26 | 3.40 | 5.52 | 7.58 | 10.4 | 12.16 | 2.30 | 4.34 | 6.22 |
| | 16 | 7.54 | 9.30 | 11.18 | 1.22 | 3.36 | 5.48 | 7.54 | 10.0 | 12.12 | 2.26 | 4.30 | 6.18 |
| | 17 | 7.51 | 9.27 | 11.15 | 1.19 | 3.33 | 5.45 | 7.51 | 9.57 | 12.9 | 2.23 | 4.27 | 6.15 |
| | 18 | 7.47 | 9.23 | 11.11 | 1.15 | 3.29 | 5.41 | 7.47 | 9.53 | 12.5 | 2.19 | 4.23 | 6.11 |
| | 19 | 7.43 | 9.29 | 11.7 | 1.11 | 3.25 | 5.37 | 7.43 | 9.49 | 12.1 | 2.15 | 4.19 | 6.7 |
| | 20 | 7.39 | 9.15 | 11.3 | 1.7 | 3.21 | 5.33 | 7.39 | 9.45 | 11.59 | 2.11 | 4.15 | 6.3 |
| | 21 | 7.36 | 9.12 | 11.0 | 1.4 | 3.18 | 5.30 | 7.35 | 9.41 | 11.56 | 2.8 | 4.12 | 6.0 |
| | 22 | 7.32 | 9.8 | 10.56 | 1.0 | 3.14 | 5.26 | 7.32 | 9.38 | 11.52 | 2.4 | 4.8 | 6.56 |
| | 23 | 7.28 | 9.4 | 10.52 | 12.56 | 3.10 | 5.22 | 7.28 | 9.34 | 11.48 | 2.0 | 4.4 | 5.52 |

కుజచారః
శు॥ 2 గురు పుబ్బ 3 వక్రీకుజః 21-50
శు॥ 10 శని పుబ్బ 4 వక్రీకుజః 7-23
బ॥ 3 ఆది పుబ్బ 1 వక్రీకుజః 38-53
బ॥ 14 బుధ మఖ 4 వక్రీకుజః 24-32

బుధచారః
శు॥ 2 గురు పూ.భా. 2 బుధః 26-13
శు॥ 2 గురు పశ్చాదుదితోబుధః 16-48
శు॥ 4 శని పూ.భా. 3 మీనేబుధః 20-25
శు॥ 5 సోమ పూ.భా. 4 మీనేబుధః 20-5
శు॥ 7 బుధ ఉ.భా. 1 బుధః 28-55
శు॥ 9 శుక్ర ఉ.భా. 2 బుధః 55-2
శు॥ 12 సోమ ఉ.భా. 3 బుధః 59-48
బ॥ 6 మంగ బుధ వక్రారంభ 12-16
ఉ.భా. 3 వక్రీబుధః
బ॥ 7 బుధ పశ్చాదస్తమితోబుధః 1-45
బ॥ 11 ఆది ఉ.భా. 2 వక్రీబుధః 59-5
బ॥ 14 గురు ఉ.భా. 1 వక్రీబుధః 53-30

గురుచారః
శు॥ 9 శుక్ర భర 1 గురుః 18-15

శుక్రచారః
శు॥ 2 గురు రేవ 3 శుక్రః 4-0
శు॥ 4 శని రేవ 4 శుక్రః 59-53
శు॥ 6 మంగ అశ్వి 1 మేషేశుక్రః 57-15
శు॥ 8 గురు అశ్వి 2 మేషేశుక్రః 55-30
శు॥ 11 ఆది అశ్వి 3 మేషేశుక్రః 58-20
శు॥ 15 గురు అశ్వి 4 మేషేశుక్రః 59-23
బ॥ 4 సోమ భర 1 శుక్రః 4-0
బ॥ 8 గురు భర 2 శుక్రః 11-5
బ॥ 11 ఆది భర 3 శుక్రః 20-48
బ॥ 14 బుధ భర 4 శుక్రః 35-12

శనిచారః
చిత్త 4 వక్రీశనిః

రాహుకేతు చారౌ
అనూ 4 రాహుః
రోహి 2 కేతుః

| | | | |
|---|---|---|---|
| బు | శు గు | కే | |
| ర | ○ ఫాల్గుణ | | |
| | శు॥ పూర్ణిమా గ్రహస్థితి | | చం కు |
| | రా | శ | |

| | | | |
|---|---|---|---|
| ర చం బు | గు శు | కే | |
| | ● ఫాల్గుణ | | |
| | బ॥ అమావాస్య గ్రహస్థితి | | కు |
| | రా | శ | |

మేడపైన నీళ్ళట్యాంకు పశ్చిమ నైఋతి వాయువ్యములయందును మేడమెట్లు దక్షిణ పశ్చిమావర్తముగా నిర్మించుకొనిన సకల శుభములు కలుగును. (వాస్తు సారము)

## గృహారంభమునకు మాసములు

చైత్రం ధనహాని, వైశాఖం శుభం, జ్యేష్ట మరణం, ఆషాఢం పశుహాని, శ్రావణం సేవకాభివృద్ధి, భాద్రపదం ప్రజాపీడ, ఆశ్వీయుజం-కలహం, కార్తీకం-ధనలాభం, మార్గశిరం-మహాభయం, పుష్యం-అగ్ని భయం, మాఘం- బహుసంపద, ఫాల్గుణం-రత్నలాభములు కలుగును. సూర్యుడు కృత్తిక, విశాఖ నక్షత్ర సంచారమందు ఇంటి ముహూర్తములు చేయకూడదు.

## గృహప్రవేశమునకు పనికివచ్చునవి

వైశాఖం బహుపుత్రప్రదం, జ్యేష్టం శుభప్రదం, మకర మాఘం ధాన్యవృద్ధి, ఫాల్గుణం సంపత్కరం, ఉత్తరాయణం ఇష్టసిద్ధి, పూర్ణసోమవారం సంపద, బుధవారం ధాన్యవృద్ధి, గురువారం పశుపుత్ర సంపద, శుక్రవారం సౌఖ్యం, చిత్త, అనూ, ధని, ఉత్త, ఉ.షా, ఉ.భా, రేవ, శత, రోహి, మృగశిరా శ్రేష్టములు. శ్రావణ, కార్తీక, మార్గశిరములు పుష్యమీ నక్షత్రము మధ్యమం.

## సమస్త కార్యములకు శుభ నక్షత్రములు

అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ నక్షత్రములు శుభములు చేర్చునవి.

## గృహ ప్రవేశమునకు పనికిరానివి

ప్రతిసంవత్సరము మే నెల 4వ తేదీనుండి 28వ తేదీవరకు, నవంబరు 6వ తేదీనుండి 20 నవంబరు వరకు మరియు, ఫిబ్రవరి 13 నుండి మార్చి 15వరకును గృహప్రవేశముగాని, దాని సంబంధిత పనులుగాని పనికిరావు. దక్షిణాయనం పనికిరాదు. ఆదివారం-క్షీణం, సోమవారం-దుఃఖం, మంగళవారం-అగ్నిభయం, శనివారం-చోరభయం కలుగును. కృత్తిక, విశాఖలలో సూర్యుడుండగను, అశ్విని, భరణి, ఆర్ద్రా, ఆశ్లేష, పుబ్బ, హస్త, విశాఖ, స్వాతి, జ్యేష్ట, పూర్వాషాఢ, శ్రవణం, పూర్వాభాద్ర నక్షత్రములలో చంద్రుడుండగను కుంభమాసమందును. శుద్ధపాడ్యమి, బహుళ ఏకాదశి, త్రయోదశి, అమావాస్య, భద్రకరణమును, దగ్ధ, రిక్తతిథులను, అవమ, త్రిద్యుస్పృక్‌లు గృహప్రవేశమునకు పనికిరావు.

## గ్రామార్వణం

గ్రామ నక్షత్రం మొదలుకొని యజమాని నక్షత్రం వరకు లెక్కించుకొనవలయును. 5 శిరస్సు ధనలాభం, 3 ముఖం ధననాశనం, 5 హృదయం-ధనధాన్యాభివృద్ధి, 6 పాదములు-దారిద్ర్యం, 1 పృష్టం ప్రాణహాని, 4 నాభి సంపద, 2 వెన్ను ధనవ్యయం, 1 కుడిచేయి ధనలాభం, 1 ఎడమ చేయి ధననాశనం కలుగును.

వాస్తు పురుషస్థితి

భాద్రపద ఆశ్వీజ కార్తీక మాసములయందు తూర్పు శిరస్సుగాను, మార్గశిర పుష్య మాఘమాసములయందు దక్షిణ శిరస్సుగాను, ఫాల్గుణ చైత్ర వైశాఖమాసములందు పశ్చిమ శిరస్సుగాను, జ్యేష్ఠ ఆషాఢ శ్రావణ మాసములందు ఉత్తర శిరస్సుగాను, వాస్తు పురుషుడు ఎడమవైపున పరుండియుండును. కావున అతని దృష్టి ప్రసరించిన దిక్కునందు పాదములుండు దిక్కునందు ఇల్లు కట్టగూడదు.

## రజస్వలకు శాంతి నక్షత్రములు

భరణి, కృత్తిక, ఆర్ద్ర, పున, ఆశ్రేష, మఖ, పుబ్బ, జ్యేష్ఠ, పూ.షా., పూ.భా., నక్షత్రములయందు ఆది, మంగళ, శనివారములయందు విషఘడియలందే దంపతులకు అష్టమచంద్ర నైధన తారలయందు రజస్వల అయిన యెడల యధావిధిగా శాంతి చేసుకొనవలయును. చైత్ర జ్యేష్ఠ ఆషాఢ భాద్రపద కార్తీక మార్గశిర మాసములయందు రజస్వల అయినను దోషములేదు. గండపురుషుడు భూమియందు లేకుండగా ఉండవలయును. క్రూర నక్షత్రమందు చంద్రుడు శుభనక్షత్రమందు సూర్యుడు వుండగా రజస్వల అయిన స్త్రీకి నక్షత్ర దోషములేదు.

## ప్రసూతికి శాంతి నక్షత్రములు

అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, ఆర్ద్ర, పుష్యమి, ఆశ్రేష, మఖ, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, పూ.ఆ., పూ.భా, రేవతి, కృష్ణ చతుర్దశి, అమావాస్య విషఘడియలయందు శిశువు జన్మించిన శాస్త్రోక్తముగా శాంతి చేసుకొన వలయును.

అశ్విని 1వ పాదం, మఖ 1వ పాదం, రేవతి 4వ పాదం, ఇవి శిశువు గండము. భరణి 3వ పాదం, కృత్తిక 3వ పాదం, పుష్యమి 2-3 పాదములు, మఖ 3వ పాదం, ఉత్తర 1వ పాదం, కృత్తిక 3వ పాదం, పుష్యమి 2-3పాదములు, పూ.షా. 3వ పాదం, వీటియందు మగశిశువు జన్మించిన పితృగండము, ఆడశిశువు జన్మించిన మాతృగండము.

రోహిణి మేనమామకు 1-2 పాదములు తల్లికి గండము, ఆశ్రేష 2వ పాదం ధనవ్యయం, 3వ పాదం తల్లికి, 4వ పాదం తండ్రికి గండము, మూల 1వ పాదం తండ్రికి, 2వ పాదం తల్లికి గండము, 3వ పాదం ధననాశనం, జ్యేష్ఠానక్షత్ర ఆద్యంతమును 10 భాగములు చేసిన 1 భాగం తల్లి తల్లికి, 2వ భాగం తల్లి తండ్రికి, 3 మేనమామకు 4 తల్లికి, 5 శిశువుకు 6 శిశు వంశమునకు, 7 ఉభయ వంశములకు, 8 సోదరులకు, 9 శ్వశురునకు, 10 సర్వమునకు గండము. మూలా నక్షత్ర ఆద్యంతమును 12 భాగములు చేసిన 1 భాగం తండ్రికి, 2 తల్లికి, 3 సోదరులకు, 4 అక్కాచెల్లెంద్రకు, 5 మేనమామకు, 6 మేనత్తుకు, 7 పినతల్లికి, 8 భార్యకు, 9 శిశువునకు గండము, 10 దారిద్ర్యం, 11 రాజ్యలాభం, 12 భాగ్యము కలుగును. విశాఖయందు మగశిశువు జన్మించిన శిశువు భార్య అనుజునకు, ఆడశిశువు జన్మించిన శిశువు భర్త అనుజునకు గండము.

మీన-మేషములకు కటక-సింహములకు వృశ్చిక-ధనుస్సులకు సంధి అరఘడియ ప్రబల గండము.

పంచమి-షష్ఠులకు, దశమి-ఏకాదశులకు, పూర్ణిమ ప్రతిపదులకు సంధి రెండు ఘడియలు సంధ్యాకాలము అమావాస్య తల్లి తండ్రి సోదరుల నక్షత్రములయందు గ్రహణ కాలమందు శిశువు జన్మించిన తప్పనిసరిగా శాంతి చేసుకొనవలయును.

## గండపురుషస్థితి

వైశాఖ ఆషాఢ కార్తీక ఫాల్గుణమాసములలో ఆకాశము, చైత్ర భాద్రపద ఆశ్వీజ మాఘమాసములలో పాతాళమునను, జ్యేష్ఠ శ్రావణ మార్గశిర పుష్యమాసములలో భూమియందు గండ పురుషుడు సంచరించును. అతను భూమియందున్నప్పుడు రజస్వల ప్రసూతి సంభవించిన అశుభము. మిగతా ప్రదేశములయందున్నప్పుడు సంభవించిన శుభము కలుగును.

## మృత విషయమై దుష్ట తిథి వార నక్షత్రములు

భరణి, కృత్తిక, రోహిణి, మృగ, పున, మఖ, ఉత్తర, విశాఖ, ఉ.షా., ధనిష్ఠ, శత, పూ.భా., ఉ.భా., రేవతి నక్షత్రములందు 1,2,6,7,11,12,13,14,15,30 తిథులయందు ఆది,మంగళ,శుక్రవారములయందు మరణము సవంభవించిన శాస్త్రోక్తముగా శాంతిచేసుకొనవలయును.

ద్విపాద నక్షత్రములు: మృగ, చిత్త, ధనిష్టలయందు 3 మాసములు, త్రిపద నక్షత్రములు: యకృత్తిక పున, ఉత్తర విశాఖ,ఉ.షా.యందు 4 మాసములు, శతభిషం 6 మాసలములు, పూ.భా. 45 రోజులు, ఉ.భా. 1 మాసం, రేవతి 15 రోజులు మరణగృహము వదలిపెట్టవలయును. కేవల తిథివారముల వల్ల దోషములేదు. తిథివారములు మంచివైనను నక్షత్రమువల్ల దోషము.

## సుస్వప్నములు

మేడను, పర్వతమును, వృక్షమును, రథమును, గుర్రమును, ఏనుగును చూచుట, ఎక్కుట, ప్రభువు, బంగారము, ఎద్దు, ఆవు అన్నము, పండ్లు, పూలు, పాలు, నెయ్యి, బ్రాహ్మణుడు, కన్య, వేశ్య నటుడు, రత్నములు, ముత్యములు, శంఖము, దేవతా విగ్రహములు, జలజంతువులు, కోడి, కొంగ, చందనము, పొగలేని అగ్ని, పూలచెట్లు, మామిడి, ఉసిరి మొదలగు ఫలవృక్షములు మారేడు చెట్టు, పుణ్యస్థలము వీటిని చూచుట, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, మనుష్యమాంసము, పక్షిమాంసము భక్ష్యములు భుజించుట పీతాంబరములు, ఆభరణములు ధరించిన స్త్రీని కౌగిలించుట ఇవి స్వప్నమందు గాంచిన ఆరోగ్యము సంతానప్రాప్తి, ధనలాభం మొదలగు శుభములు కలుగును. తెలుపు, పచ్చని వస్తువులు చూచుట మంచిది.

## దుస్వప్నములు

క్రూర జంతువులు, నువ్వులు, నూనె, భస్మము, ఎముకలు, ప్రత్తి, ఎనుబోతు, ఉప్పు, ఇనుము, మలిన వస్త్రధారులు, మురికినీళ్ళు, ఛండాలురు, దొంగలు, రక్షక భటులు, మలిన వస్తువులు, క్రూరులు వీటిని చూచుట, స్వప్నమందు, బురదయందు, నీటియందు మునుగుట, రోగము వచ్చుట, మృతవార్త వినుట ఇవి స్వప్నమునందు కలిగిన అశుభము.

## శుభ శకునములు

ఇద్దరు బ్రాహ్మణులు, ఒక శూద్రుడు, ఉత్తమ విప్రుడు, క్షత్రియుడు, గోవు, వృషభము, అశ్వము, గజము, జలచరములు, వేశ్య, సువాసిని, స్త్రీ, దంపతులు, నీళ్ళు, పాలు, పెరుగు, నెయ్యి, భక్ష్యములు, చెరకు, పూలు, పండ్లు, రత్నములు, ఛత్ర-చామరములు, అద్దము, వీణ, మద్దెల, శంఖము, మంగళవాయిద్యములు, గోమయం, తడిమట్టి. ఇవి ఎదురగటు, నెమలి, ముంగిస, మేక, కోడి, భారద్వాజము ఇవి ఎడమ నుండి కుడివైపుకు వెళ్ళుట మంచిది.

## కుజదోష తత్పరిహారములు

వధూవరులు జాతక చక్రములలో కుజుడు 2-4-7-8-12 స్థానములలో ఉన్న యెడల కుజదోషమున్నట్లు గ్రహించ వలయును. ఆ దోషమే పురుషునికి భార్యావియోగము. స్త్రీకి భర్తృ వియోగము కలుగజేయును.

లగ్నమునుండి చంద్రుడున్న స్థానము నుండి శుక్రుడున్న స్థానమునుండి కూడ చూచిన పై స్థానములలో కుజుడున్న కుజదోషమున్నట్లు గ్రహించవలయును.

కటక సింహరాశులలోను మకరరాశియందును కుజునికి మిత్రక్షేత్రములయందును జన్మించిన వారికి కుజదోషము లేదు.

రెండవ స్థానమునందుండెడి కుజదోషము మిథున కన్యలలో నుండునపుడు లేదు. అటులనే పండ్రెండవ స్థానము వృషభ తులలైనను, నాల్గవ స్థానము మేష వృశ్చికములైనను, ఏడవ స్థానము మకర కర్కాటకములైనను, అష్టమ స్థానము ధనుర్మీనము లైనను కుజదోషములేదు. కుజుడు బృహస్పతితోనైనను, చంద్రునితోనైనను కలిసియున్నను కుజదోషములేదు.

వధూవరులకు పైన చెప్పినట్లు 2,4,7,8,12 స్థానములలో ఉభయులకూ కుజుడుండిన దోషములేదు. దీర్ఘకాలము దాంపత్య సుఖముననుభవించి పుత్రారామ ధన క్షేత్రాదులలో సుఖింతురు. ఒకరి జాతకమునందే యుండిన ఆపదలు కలుగును.

పురుషులకు 2-12 స్థానములయందును, స్త్రీలకు 4-7 స్థానములయందును, ఉభయులకు 8వ స్థానమునందును కుజుడుండెనేని కుజదోషము తప్పదు.

అశ్వని, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఆశ్రేష, ఉత్తర, స్వాతి, అనూరాధ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రణం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములయందు జన్మించినవారికి కుజదోషములేదు.

## ఏకోదర సంస్కార నిర్ణయము

అన్నదమ్ములకు ఒకేరీతి సంస్కారములు ఒకసారి చేయకూడదు. కనీసం ఆరుమాసముల వ్యవధియైన యుండవలెను. తప్పనిసరియైన సంవత్సరాదికి ముందు ఒకరికి. తదుపరి ఒకరికి చేయుట ఆచారము కలదు. అన్నాచెల్లెంద్రకు ఒకే సంస్కారము ఒకేసారి చేయవచ్చును. కన్యాదానము చేసిన తదుపరి కన్యను తెచ్చుకొనవలయును. తన పుత్రికనిచ్చిన ఇంటిలో తన కుమారునకు కన్యను తేకూడదు. జ్యేష్ఠ సంతానమునకు జ్యేష్ఠా నక్షత్రమున పుట్టినవారికిని జ్యేష్ఠమాసమున వివాహాదులు చేయకూడదు.

## యమల(కవలల) విషయము

యమలజాతులు అనగా కవలపిల్లలు. ఒక తల్లికి ఒకే గర్భమందు జనించిన ఇద్దరు పిల్లలు. వీరికి జాతకర్మ మొదలు ఉపనయనము వరకున్ను ఒక కాలమందు వేరుగా చేయవలయును. అందు జ్యేష్టక్రమముగా చేయవలయును. వేదిక ఒకటి ఏకలగ్నమందు, బ్రహ్మ ఒకడు, నాంది ఒకటి, అంకురార్పణము ఒకటి అనగా ఇద్దరిని కూర్చుండబెట్టుకొని ఒకనికివలెనే అన్ని కర్మలు ఒక్కమారే చేయవలెను. పెద్దవానికి ముందుచేసి తరువాత చిన్నవానికి చేయుచుండవలెను. అగ్నికార్యము మాత్రము వేరుగా చేయవలెను. వివాహము ఒక సంవత్సరమందు, ఒక దినమందు ఒక లగ్నమందు, ఒక మంటపమందు చేయవలెను. ఇద్దరు ఆడపిల్లలకున్ను ఈ ప్రకారమే జరుపవలెను.

## వధూవర గుణమేళన చక్రము (క్రమముగా వస్తున్న దోషాలు సంస్కరింపబడినవి)

| వధూ నక్షత్రములు \ వర నక్షత్రములు | | మేషం (అశ్వి, భర, కృత్తి 1) | వృషభం (కృత్తి 3, రోహి, మృగ 2) | మిధునం (మృగ 2, ఆర్ద్ర, పున 3) | కర్కాటకం (పున 1, పుష్య, ఆశ్లే) | సింహం (మఖ, పుబ్బ, ఉత్త 1) | కన్య (ఉత్త 3, హస్త, చిత్త 2) | తుల (చిత్త 2, స్వాతి, విశాఖ 3) | వృశ్చికం (విశాఖ 1, అనూ, జ్యేష్ఠ) | ధనుస్సు (మూల, పూ.షా., ఉ.షా. 1) | మకరం (ఉ.షా. 3, శ్రవ, ధని 2) | కుంభం (ధని 2, శత, పూ.భా. 3) | మీనం (పూ.భా. 1, ఉ.భా., రేవతి) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్విని భరణి కృత్తిక | మేషం | 26 33 28 | 19 24 24 | 17 18 18 | 23 32 23 | 21 24 14 | 9 11 14 | 23 32 23 | 21 26 16 | 14 26 23 | 26 29 23 | 23 17 15 | 14 24 26 |
| | | 33 28 28 | 20 25 14 | 19 27 26 | 29 24 26 | 20 17 24 | 19 20 6 | 15 30 22 | 20 18 22 | 21 19 24 | 28 28 11 | 11 22 24 | 23 18 27 |
| | | 27 28 25 | 15 9 15 | 21 19 18 | 22 27 25 | 15 17 17 | 19 14 16 | 27 15 18 | 14 20 26 | 23 16 10 | 12 10 24 | 23 26 17 | 16 20 12 |
| కృత్తిక రోహి మృగ | వృషభం | 18 18 16 | 25 19 25 | 16 16 16 | 20 23 19 | 17 19 19 | 18 19 22 | 21 10 13 | 20 25 31 | 19 12 9 | 10 9 22 | 28 30 22 | 18 22 14 |
| | | 25 26 11 | 18 28 34 | 24 25 21 | 24 28 15 | 13 26 25 | 25 24 19 | 18 15 10 | 17 31 27 | 16 21 10 | 15 17 20 | 26 28 30 | 27 28 21 |
| | | 25 16 18 | 27 34 25 | 16 22 21 | 24 19 20 | 19 16 22 | 21 23 11 | 10 22 18 | 16 23 25 | 16 11 15 | 20 25 11 | 17 27 28 | 25 17 28 |
| మృగ2 ఆర్ద్ర పున | మిధునం | 28 19 22 | 17 25 17 | 24 32 30 | 17 13 15 | 25 20 26 | 29 32 26 | 11 25 20 | 12 11 15 | 24 19 24 | 18 23 9 | 11 22 22 | 24 16 25 |
| | | 19 28 22 | 19 26 23 | 32 28 24 | 11 19 16 | 25 30 28 | 24 25 27 | 20 26 20 | 13 18 6 | 19 30 27 | 22 23 17 | 18 13 16 | 17 28 27 |
| | | 19 25 21 | 19 22 21 | 30 24 25 | 12 21 18 | 24 27 19 | 22 25 26 | 19 26 20 | 14 20 8 | 16 23 26 | 20 24 16 | 18 13 13 | 15 25 26 |
| పున 1 పుష్య ఆశ్లే | కర్కాటకం | 22 29 24 | 21 24 24 | 16 10 11 | 19 33 29 | 19 22 14 | 16 19 20 | 20 26 20 | 18 26 14 | 10 22 19 | 25 28 21 | 14 8 9 | 13 24 25 |
| | | 31 23 28 | 24 27 17 | 11 18 19 | 33 28 30 | 21 16 25 | 26 28 13 | 12 28 20 | 20 18 22 | 18 12 22 | 27 27 14 | 5 16 16 | 23 18 27 |
| | | 25 25 22 | 18 13 20 | 12 14 15 | 29 28 28 | 20 18 19 | 20 21 25 | 24 13 16 | 16 21 27 | 23 18 10 | 12 16 26 | 17 20 11 | 16 20 12 |
| మఖ పుబ్బ ఉత్తర 1 | సింహం | 20 19 16 | 17 11 18 | 22 23 21 | 18 20 17 | 28 30 27 | 16 17 22 | 25 12 17 | 25 28 34 | 24 19 9 | 5 7 20 | 25 26 19 | 20 21 13 |
| | | 26 17 18 | 19 25 15 | 19 29 24 | 21 18 20 | 31 28 33 | 22 22 9 | 12 25 20 | 26 23 27 | 19 17 23 | 19 20 7 | 12 21 25 | 26 19 26 |
| | | 14 24 18 | 19 24 21 | 25 21 18 | 15 26 21 | 28 33 25 | 14 14 13 | 16 25 16 | 22 31 19 | 11 24 22 | 18 17 12 | 17 11 14 | 15 28 25 |
| ఉత్తర3 హస్త చిత్త2 | కన్య | 13 23 18 | 19 23 21 | 28 23 21 | 16 27 22 | 18 23 15 | 25 25 24 | 16 25 16 | 18 26 14 | 15 28 27 | 21 22 15 | 17 10 13 | 16 28 25 |
| | | 15 25 20 | 21 24 23 | 31 24 24 | 19 29 26 | 20 23 15 | 25 30 28 | 20 23 20 | 20 28 16 | 22 33 32 | 22 24 18 | 19 11 14 | 16 28 29 |
| | | 13 5 17 | 22 18 8 | 16 25 23 | 18 12 26 | 23 9 13 | 23 26 25 | 17 18 25 | 27 11 24 | 27 13 20 | 14 16 13 | 14 23 16 | 19 10 19 |
| చిత్త2 స్వాతి విశాఖ3 | తుల | 22 14 27 | 22 18 9 | 10 19 17 | 18 11 25 | 25 11 16 | 16 19 18 | 25 26 33 | 22 7 21 | 27 13 21 | 23 24 21 | 14 25 18 | 12 3 12 |
| | | 29 31 16 | 13 16 23 | 25 26 26 | 26 29 16 | 15 26 26 | 26 29 21 | 28 28 20 | 9 23 19 | 26 29 19 | 22 24 26 | 21 21 24 | 17 21 14 |
| | | 22 22 19 | 14 10 17 | 18 19 17 | 18 19 17 | 18 20 16 | 16 19 26 | 33 18 25 | 14 15 21 | 27 21 11 | 13 16 29 | 24 25 18 | 12 11 4 |
| విశాఖ1 అనూ జ్యేష్ఠ | వృశ్చికం | 16 16 14 | 19 14 22 | 13 14 14 | 19 18 15 | 21 23 21 | 18 19 28 | 23 8 17 | 28 27 31 | 23 16 9 | 12 12 27 | 27 26 22 | 21 18 9 |
| | | 26 16 20 | 25 29 21 | 10 17 19 | 25 17 22 | 27 22 30 | 25 27 12 | 8 22 16 | 28 30 30 | 18 15 22 | 25 28 14 | 14 24 24 | 24 18 26 |
| | | 12 19 24 | 29 24 23 | 12 3 5 | 11 19 26 | 32 26 18 | 12 13 24 | 20 16 20 | 32 30 28 | 14 18 17 | 20 22 26 | 25 20 11 | 11 21 20 |
| మూల పూ.షా. ఉ.షా. | ధనుస్సు | 12 20 23 | 18 14 13 | 21 17 13 | 9 17 24 | 24 18 10 | 13 15 26 | 26 23 27 | 23 17 15 | 28 28 26 | 14 16 20 | 29 23 15 | 16 26 26 |
| | | 26 19 16 | 11 20 10 | 18 29 27 | 23 13 11 | 19 17 24 | 26 23 12 | 11 28 20 | 17 16 19 | 28 28 34 | 22 23 7 | 16 25 30 | 31 24 32 |
| | | 24 24 10 | 4 9 14 | 23 26 25 | 20 23 9 | 10 23 21 | 26 26 20 | 20 18 12 | 8 23 18 | 26 34 25 | 13 13 13 | 22 24 28 | 29 31 22 |
| ఉ.షా.3 శ్రవ ధని 2 | మకరం | 26 27 13 | 10 15 20 | 17 21 19 | 26 28 14 | 6 20 19 | 21 22 15 | 22 21 14 | 13 27 22 | 15 23 14 | 25 25 25 | 15 17 23 | 29 31 22 |
| | | 31 28 13 | 11 17 25 | 22 22 23 | 29 28 17 | 10 21 20 | 24 24 17 | 25 23 17 | 17 30 26 | 19 24 14 | 25 28 29 | 19 21 22 | 30 31 25 |
| | | 20 11 25 | 22 19 8 | 6 16 13 | 20 13 27 | 20 6 12 | 14 16 13 | 20 25 28 | 27 14 28 | 21 9 14 | 25 27 25 | 15 22 17 | 25 24 15 |
| ధని 2 శత పూ.భా.3 | కుంభం | 19 11 24 | 29 25 16 | 9 18 16 | 11 4 18 | 25 11 17 | 16 20 15 | 16 21 24 | 24 12 26 | 30 17 23 | 16 17 16 | 25 32 27 | 16 7 14 |
| | | 16 22 27 | 31 28 26 | 20 12 13 | 5 15 21 | 27 21 11 | 10 10 24 | 25 19 25 | 25 23 21 | 24 27 25 | 18 20 23 | 32 28 18 | 7 16 17 |
| | | 17 25 18 | 23 31 29 | 22 16 13 | 8 17 22 | 19 25 15 | 14 17 17 | 18 26 18 | 19 25 12 | 16 31 28 | 21 23 18 | 27 18 25 | 14 21 19 |
| | | 13 21 15 | 17 26 23 | 23 16 14 | 13 23 18 | 18 24 14 | 15 18 18 | 11 18 11 | 18 25 12 | 15 30 28 | 28 29 24 | 15 6 13 | 25 32 30 |
| పూ.భా.1 ఉ.భా. రేవతి | మీనం | 23 17 19 | 21 27 16 | 15 27 24 | 24 18 20 | 20 18 27 | 27 27 9 | 2 20 10 | 18 19 22 | 25 23 30 | 30 29 15 | 6 15 20 | 32 28 33 |
| | | 25 26 13 | 15 20 27 | 26 25 25 | 27 14 14 | 14 25 24 | 24 28 20 | 13 12 5 | 13 27 23 | 27 31 21 | 21 24 24 | 15 18 18 | 30 33 28 |

## గ్రహ కాలహోర (ప్రతిహోర 1 గంట కాలముండును)

| వారం | కాలం | 6-7 | 7-8 | 8-9 | 9-10 | 10-11 | 11-12 | 12-1 | 1-2 | 2-3 | 3-4 | 4-5 | 5-6 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆది | పగలు | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని |
| | రాత్రి | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ |
| సోమ | పగలు | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య |
| | రాత్రి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు |
| మంగళ | పగలు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర |
| | రాత్రి | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర |
| బుధ | పగలు | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ |
| | రాత్రి | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని |
| గురు | పగలు | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ |
| | రాత్రి | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య |
| శుక్ర | పగలు | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు |
| | రాత్రి | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర |
| శని | పగలు | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | బుధ | చంద్ర |
| | రాత్రి | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ |

ఈ కాలహోరకు పగటి ముహూర్తములు 12. రాత్రి ముహూర్తములు 12. వీటిలో చంద్ర, గురు, శుక్రహోరలు శుభఫలమును, బుధ, కుజ హోరలు మధ్యమఫలమును, సూర్య, శనిహోరలు అధమ ఫలమును యిచ్చును. చంద్ర, గురు, శుక్ర హోరలయందు రాహు మూలముగా నుండిన కార్యానుకూలముగానుండును.

పంచాంగ కర్త :
దైవజ్ఞ శిఖామణి, జ్యోతిష్యరత్న
**తి.న.చ. సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి**
ఇ.నెం. 1-2-45, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం,
బాణాపురం, జనగామ. ఫోన్. 08716-221064, సెల్. 98490 54861.